www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 10 జులై 2025 5 తూర్పుగోదావరి



టీచర్స్, పేరెంట్స్ మీట్‌కు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌కు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ప్రస్తుతం జిల్లాలో 976 పాఠశాలలు, 15 జూనియర్ కళాశాలల్లో శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలవుతుందన్నారు. ప్రతి నెలా కుకింగ్ కాస్ట్, అదనపు మెనూ కింద ప్రాథమిక పాఠశాలకు రూ.5.88 అలాగే ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలకు రూ.8.57 చొప్పున ప్రతి విద్యార్థికి చెల్లిస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల జీతాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రూ.1000, రాష్ట్ర ప్రభుత్వం రూ.2వేలు మొత్తంగా రూ.3వేలు అందిస్తున్నామన్నారు.

సమ్మె సంపూర్ణం

కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జిల్లాలో బుధవారం చేపట్టిన సమ్మె సంపూర్ణంగా జరిగింది. జిల్లాలోని అన్ని మండలాల్లో కార్మికులు సమ్మె సైరెన్ మోగించారు.స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి ప్రభుత్వ విధానాల పట్ల వారికున్న వ్యతిరేకతను వివిధ రూపాల్లో చాటారు. సమ్మెలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, మానవహారాలు, బైక్ ర్యాలీలు, ధర్నాలు జరిగాయి. కార్మికుల నినాదాలతో మండల కేంద్రాలు హోరెత్తాయి. అరుణపతాలతో నిర్వహించిన ర్యాలీలతో రహదారులు ఎర్ర గోదారిని తలపించాయి. అన్ని రంగాల కార్మికులు, స్కీమ్ వర్కర్లు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు, ఎల్ఐసి, మెడికల్ రిప్స్ సైతం ఈ సమ్మెలో భాగస్వాములయ్యారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు అందించాలని, పది గంటల పనివిధానాన్ని ఉపసంహరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు నినదించారు.



రాజమహేంద్రవరంలో కార్మిక సంఘాల భారీ ర్యాలీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. బుధవారం నిర్వహించిన మహాప్రదర్శన కార్మికుల ఐక్యతను చాటింది. వేలాది మంది కార్మికులు ఈ ప్రదర్శనలో భాగస్వామ్యులయ్యారు. కోటిపల్లి బస్టాండ్ నుంచి కోటగుమ్మం వరకూ ప్రదర్శన జరిగింది. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఏఐఎఫ్‌టియు నాయకులు అగ్రభాగాన నిలబడి నడిపించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నినాదాలతో ఎండగట్టారు. కోటగుమ్మం వద్ద సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ అధ్యక్షత సభ నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడుతూ లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలన్నారు. అదానీ, అంబానీల వంటి కార్పొరేట్లకు సేవ చేయడమే లక్ష్యంగా మోడీ పాలన సాగుతోందన్నారు. ఈ నేపథ్యంలోనే కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చి లేబర్ కోడ్లను తీసుకొచ్చారన్నారు. బ్రిటిష్ వారి పాలనలోనూ ఇటువంటి నిరంకుశ పాలన జరగలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఇప్పటికే కారు చౌకగా కట్టబెడుతున్నారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో వెన్నుపోటు పొడిచిన వారే ఇప్పుడు దేశభక్తి పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. బ్రిటిష్ వారిని తరిమికొట్టిన విధంగా మోడీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం మోడీ విధానాలకు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వం అదానీతో చేసుకొన్న ఒప్పందాన్ని వ్యతిరేకించిన టిడిపి, నేడు అధికారంలోకి వచ్చిన అనంతరం అదే ఒప్పందాన్ని కొనసాగిస్తుందన్నారు.స్మార్ట్ మీటర్లను బద్దలు కొట్టమని పిలుపునిచ్చిన లోకేష్ వాఖ్యలను గుర్తు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి టి.మధు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం బ్రిటిష్ పాలనను తలపిస్తోందన్నారు. ఐఎన్‌టియుసి అధ్యక్షులు టికె.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ లేబర్ కోడ్లు రద్దయ్యే వరకూ పోరాటం ఆగదన్నారు. ఎఐటియుసి రాష్ట్ర కోశాధికారి బివివి.కొండలరావు మాట్లాడుతూ స్కీము వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ మాట్లాడుతూ కేంద్రలో మోడీ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే పోరాటాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టియు నాయకులు ఎవి.రమణ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలన్నారు. ఎఐఎఫ్‌టియు నాయకులు జోజి మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, నిత్యావసర సరుకులు ధరలు తగ్గించాలని, బ్లాక్ మార్కెట్ అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ఎస్.మూర్తి, రామచంద్రరావు, పూర్ణిమరాజు, బేబీరాణి, సత్తిరాజు, కె.రామకృష్ణ, ఐ.సుబ్రహ్మణ్యం, వెంకటలక్ష్మి, ఎఐటియుసి జిల్లా కన్వీనర్ కె.రాంబాబు, నల్లా రామారావు, లావణ్య, సునీల్, రమణ, దేముడు బాబు, అప్పల నాయుడు, ఐఎఫ్‌టియు నాయకులు అప్పల వెంకటనాయుడు పాల్గొన్నారు.

ఐసిఇయు ఆధ్వర్యంలో...

ఎల్ఐసి రాజమండ్రి డివిజన్‌లో ఉన్న 20 శాఖా కార్యాలయాల్లో క్లాస్ 3, 4 ఉద్యోగులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ రాజమండ్రి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్ తెలిపారు. సమ్మెలో భాగంబగా నిరసన ప్రదర్శన నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్ఆర్‌జె.మాథ్యూస్, ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.గనియ్య, ఒబిసి ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి యమ్.రమేష్ బాబు, ఏజెంట్ అసోసియేషన్ నాయకులు విశ్వేశ్వర రావు, చంద్రశేఖర్, క్లాస్ 1 అధికారుల సంఘం అధ్యక్షుడు వీర కిషోర్, విశ్రాంత ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు రగుణాధరావు సంఘీభావం తెలిపారు.

మెడికల్ రిప్స్ ఆధ్వర్యంలో...

మెడికల్, సేల్స్ రిప్రజంటేటివ్స్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఎపిఎంఎస్ఆర్‌యు రాష్ట్ర కార్యదర్శి నక్కా సత్తిరాజు ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల వల్ల సేల్స్ ప్రమోషన్ రంగంలో పనిచేస్తున్న దాదాపు 4 లక్షల మంది భవితవ్యం యాజమాన్యాల చెప్పుచేతల్లోకి వెళ్తుందన్నారు. మోడీ గవర్నమెంట్ ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్‌ని తీసుకొచ్చి మెడికల్ అండ్ సేల్స్ రంగంలో రిప్రజెంటేటివ్‌లకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రణ్‌దీప్‌సింగ్, ఎంవివి.సత్య నారాయణ, రామ్‌కుమార్, రాంబాబు, గోపాల్, రామారావు, మూర్తి, శాస్త్రి, ఉపేంద్ర, హుస్సేన్, శేఖర్ పాల్గొన్నారు.

అనపర్తి : అనపర్తి ఐఎల్‌టిడి బ్రాంచ్‌లో ఎపి ఫెడరేషన్ కంపెనీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. బ్రాంచ్ అధ్యక్షులు కొట్టు సూర్యనారయణ, బ్రాంచ్ కార్యదర్శి రవ్వ శామ్యూల్, ట్రెజరర్ పి.నాగేశ్వరరావు, నాయకులు ఎన్.కోటయ్య, గోలి వెంకటకృష్ణ, రామకృష్ణ, చక్రరావు తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు : కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు చాగల్లులో ర్యాలీ జరిగింది. నాయకులు కె.పోచమ్మ, సిఐటియు మండల కార్యదర్శి కెకె.దుర్గారావు మాట్లాడారు. ఎస్‌కె.ఆదాం, గారపాటి సుబ్బారావు, పిఎస్.మూర్తి, కె.బుద్ధుడు, యుటిఎఫ్ నాయకులు పి.శ్రీను, బాట్లింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ నాగేశ్వరరావు, ఆశా నాయకురాలు పి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలోని మోర్త, ఉండ్రాజవరంలో వివిధ రంగా కార్మికులు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయకర్, జిల్లా కో-ఆపరేటివ్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మోర్త బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వివి సుబ్బారావు తదితరలు పాల్గొన్నారు.

గోకవరం : అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. యుటిఎఫ్ మండల శాఖ సంపూర్ణ మద్దతు తెలిపింది. కార్మికులు ప్రదర్శన నిర్వహించి దేవీచౌక్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.నాగభూషణం, ఎం.ప్రేమ్‌కుమార్, ఆర్.హరినాథ్, పి.త్రిమూర్తులు, ఎం.మాలతి, ఎంవిఎస్ ఎస్ భాస్కరం, జి విజయ కుమారి, పి ధర్మకుమారి, మురళి,రవీంద్ర, పాల్గొన్నారు.

దేవరపల్లి : భారీ ప్రదర్శన, మానవహారం అనంతరం సిఐటియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ టిపి.లక్ష్మి అధ్యక్షత సభ జరిగింది. ఈ సభలో భగత్ మాట్లాడారు. ఎం.వెంకటలక్ష్మి, పి.పెంటయ్య, కె.స్వరూపరాణి, తొర్లపాటి ఇందిర, జి.వరలక్ష్మి, రమేష్, ఆర్.గంగరాజు, టి.ఉషారాణి, బి.గంగాధర్, ఐ.శ్రీనివాసరావు, యు.కృష్ణారావు, కె.రత్నాజీ, పి.సత్యనారాయణ, సుభాష్ చంద్రబోస్ మాట్లాడారు. దుద్దుకూరులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె.మస్తాన్, ఇఫ్టూ నాయకుడు నాగేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు సత్యనారాయణ మాట్లాడారు.

తాళ్లపూడి : తాళ్లపూడి బస్టాండ్ సెంటర్ నుంచి ప్రక్కిలంక జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నాయకులు వల్లేపల్లి నరసింహమూర్తి మాట్లాడారు.. వివిధ సంఘాలకు చెందిన ఉప్పే కేదారేశ్వరరావు, డి.సత్తిబాబు, ఎస్.వెంకటేశ్వరరావు, ఎం.ఆంజనేయులు, ఎం.శేషగిరిరాజు, సుజాత, జి.బేబి పాల్గొన్నారు.

కొవ్వూరు : యజమానులకు రక్షణగా కార్మికులకు శిక్షలుగా ఉన్న లేబర్ కోడ్స్ తక్షణం రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులుఎం.సుందర్‌బాబు డిమాండ్ చేశారు. సమెవ్మలో భాగంగా కొవ్వూరు బస్టాండ్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు కార్మిక సంఘాలు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్, విజయ విహార్, అల్లూరి సెంటర్‌లలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సుందర్‌బాబు మాట్లాడారు. లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలన్నారు. నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలను అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. అంగన్‌వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్. మాణిక్యంబ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మాణిక్ రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు ఎం.జ్యోతిబసు, పి.చిన్నబాబు, జెఎసి నాయకులు పి.గురునాథం తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం : చెక్‌పోస్టు నుంచి బస్టాండ్ వరకూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. రైతు కూలీ సంఘం జిల్లా నేత బేతాళ శ్రీనివాస్, జెఎసి చైర్మన్ జోడాల వెంకటేశ్వరరావు తదితరులు మాటాల్డఆరు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షులు రామలక్ష్మి, ఆశ వర్కర్స్ అధ్యక్షులు అయినపర్తి మేరీ, సెక్రటరీ రామతులసి, విఒఎల సంఘం అధ్యక్షులు ఎన్.మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం: సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అన్నదాన సత్రం నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టి ధర్నా చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతుకుల సంఘం జిల్లా అధ్యక్షులు జె.సత్తిబాబు మాట్లాడారు. తుమ్మల కళావతి, తామర్ల గౌరి, దోమ్మ సీత, నల్లమిల్లి వరలక్ష్మి, బిలకుర్తి జగదంబ తదితరులు పాల్గొన్నారు.

పెరవలి : జాతీయ రహదారిపై కెవిపిఎస్ జిల్లా నాయకులు జువ్వల రాంబాబు యుటిఎఫ్ నాయకులు వెంకటరమణ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట సెక్రెటరీ కె.కృష్ణవేణి, బి.నాగవేణి, సిహెచ్.విశాలి, కన్యాకుమారి, రామలక్ష్మి, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.


తోపుడు బండ్లపై ప్రభుత్వరంగ సంస్థల విక్రయాన్ని నిరసన


సమ్మెలో మెడికల్ రిప్స్


రాజానగరంలో...


ఉండ్రాజవరంలో...


పెరవలిలో...


కొవ్వూరులో...


నిడదవోలులో...


అనపర్తిలో...


ఛాగల్లులో...


తాళ్లపూడిలో...


దేవరపల్లిలో...


సమ్మెలో ఎల్ఐసి సిబ్బంది



గోకవరంలో...



గోపాలపురంలో...


నల్లజర్లలో...

రెడ్‌క్రాస్ సేవలను విస్తృతం చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ కార్యక్రమాలను విస్తృతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. డిఇఒ కె.వాసుదేవరావు ఆధ్వర్యంలో 100 మంది శాశ్వత సభ్యులు రెడ్ క్రాస్‌లో చేరారు. వారికి సంబంధించిన రూ.1.10 లక్షల చెక్కును కలెక్టర్ తూర్పు విభాగం రెడ్ క్రాస్ ప్రతినిధి డాక్టర్ జి.మహాలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రెడ్ క్రాస్ కార్యకలాపాలు సామాజిక సేవలో కీలకమైనవన్నారు. ఈ కార్యకలాపాలను విస్తత స్థాయిలో ప్రచారం చేయడంలో సభ్యత్వ నమోదు ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. కొవ్వూరు, రాజమండ్రి డివిజన్ల పరిధిలో 500 మంది సభ్యత్వాలు నమోదు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆమె తెలిపారు. విద్యాసంస్థల విద్యార్థులు యూత్ రెడ్ క్రాస్ సభ్యులుగా , పాఠశాల విద్యార్థులు జూనియర్ రెడ్ క్రాస్ సభ్యులుగా చేరేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

వేగుళ్లను కలిసిన ఎత్తిపోతల పథకం పాలకవర్గం

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఎపిఎస్ ఐడిసి చైర్మన్‌గా నియమితులైన వేగుళ్ల లీలాకృష్ణను తాళ్లపూడి మండలం పైడిమెట్ల ఎత్తిపోతల పథకం అధ్యక్ష, కార్యదర్శులు ముళ్లపూడి రామచంద్రం, గన్నిన సత్తిబాబుబుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేగుళ్లతో వారు మాట్లాడారు. పైడిమెట్ట పథకం అవసరాలతో పాటు మండలంలోని మిగిలిన ఎత్తిపోతల పథకాల వివరాలను వివరించారు. వాటిని అభివృద్ధి చేయాలని కోరినట్లు వారు తెలిపారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి -గోకవరం

గోకవరానికి చెందిన ఉపాధ్యాయుడు బొమ్మగంటి నాగభూషణం(56) బుధవారం గుండెపోటుతో మరణించాడు. రంపఎర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఇటీవలే బదిలీపై తంటికొండ జడ్‌పి ఉన్నత పాఠశాలకు వెళ్లారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తుండగా ఆకస్మికంగా గుండెపోటుకు గురై పడిపోయారు. తోటి ఉపాధ్యాయులు హుటాహుటిన గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయన మృతితో పాఠశాలలో విషాదం నెలకొంది.

కార్టూ'నిజం'



పిఎసిఎస్‌లకు త్రీమెన్ కమిటీల నియామకం

కొవ్వూరు నియోజకవర్గంలో 13 టిడిపి ఒక చోట జనసేనకు కేటాయింపు

ప్రజాశక్తి- కొవ్వూరు

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు త్రీమెన్ కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొవ్వూరు శ్రీరామ పిఏసిఎస్‌కి కంఠమణి రామకృష్ణ చైర్మన్‌గా, ఉప్పులూరి ప్రసాద్, దండబోయిన మురళీకృష్ణ సభ్యులుగా నియమించారు. మలకపల్లి పిఏసిఎస్‌కు జొన్నలగడ్డ సుబ్బరాయుడు చౌదరిని అధ్యక్షునిగా, సిద్ధ సీతారామకృష్ణ, బోడపాటి గంగరాజులను సభ్యులుగా నియమించారు. దొమ్మేరు సొసైటీకి గారపాటి శ్రీవెంకట కృష్ణ రామారావును అధ్యక్షునిగా సిద్ధగాని సావిత్రమ్మ, తోట ముద్దులబాబులను సభ్యులుగా నియమించారు. ఆరికరేవుల సొసైటీకి చావా రామకృష్ణ శ్రీనివాసరావును అధ్యక్షులుగా నియమించగా మాణిక్‌రెడ్డి రామకృష్ణారావు, దాసరి కృష్ణలను సభ్యులుగా నియమించారు. మద్దూరు పిఏసిఎస్ అధ్యక్షునిగా నాయుడు వీర్రాజును, సభ్యులుగా ఆకుల నాగరాజు పల్లి సత్యనారాయణ నియమించారు. పసివేదలకు అధ్యక్షునిగా గారపాటి రామచంద్రరావు, సభ్యులుగా వేములపల్లి రత్న రాజేంద్ర, గోనపరెడ్డి శ్రీనివాసరావులను నియమించారు. కాపవరం పిఏసిఎస్‌కు జనసేన మండల అధ్యక్షుడు సుంకర సత్తిబాబును చైర్మన్‌గా నియమించారు. సభ్యులుగా వెంపాటి సత్యనారాయణ, ఎం.నాగ వీరభద్రరావులను నియమించారు.

చాగల్లు : మండలంలో మార్కొండపాడు, కలవలపల్లి, చిక్కాల సొసైటీలకు త్రీమెన్ కమిటీలను ప్రభుత్వం నియమించింది. మార్కొండపాడు సొసైటీ అధ్యక్షులుగా మద్దిపాటి వీరరాఘవులు, సభ్యులుగా ఉప్పులూరు ఆదినారాయణ, బొడ్డు వీరేంద్ర చౌదరి నియమితులయ్యారు. చిక్కాల సొసైటీ అధ్యక్షులుగా వై.అబ్బులుచౌదరి, సభ్యులుగా కేతా సత్యనారాయణ, జె.గంగరాజు, కలవలపల్లి సొసైటీ అధ్యక్షులుగా అబ్బూరి సీతారామాంజనేయులు సభ్యులుగా గగ్ర గురుప్రసాద్, నరమామిడి పెద్దగోవింద్ నియమితులయ్యారు. ఊనగట్ల సొసైటీకి ఇంకా నియామకం పూర్తికాలేదు. ఇక్కడ ఇద్దరి అభ్యర్థులు చైర్మన్ కోసం తీవ్రంగా పోటీపడుతున్నట్టు సమచారాం.


కంఠమణి రామకృష్ణారావు | చావా రామకృష్ణ శ్రీనివాసరావు | జి.శ్రీవెంకటకృష్ణ రామారావు | గారపాటి రామచంద్రరావు | నాయుడు వీర్రాజు | సుంకర సత్తిబాబు

వార్షిక ప్రణాళికపై శిక్షణ

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కెవికె. దుర్గారావు ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. టిఒటిలుగా ఎంపిడిఒ వై.రాజారావు, పంచాయతీ కార్యదర్శి, ఎం.రాణి, డిజిటల్ అసిస్టెంట్ రాజశేఖర్ వ్యవహరించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పించారు. లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

ఉండ్రాజవరం : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి4 విధానంలో భాగంగా బంగారు కుటుంబాలను ఏర్పాటు చేసేందుకు శ్రీమంతులు, పారిశ్రామిక వేత్తలు సహకరించాలని తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఒకరోజు వార్షిక కార్యాచరణ ప్రణాళిక శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వివివిఎస్.రామారావు, వార్షిక కార్యాచరణ ప్రణాళికపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఎ.ఆంజనేయ శర్మ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటిల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

తాళ్లపూడి : పంచాయతీల అభివద్ధి, పురోగతి సాధించేందుకు కార్యదర్శులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపిడిఒ ఎస్.వేణుగోపాలరెడ్డి అన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో కార్యదర్శులకు బుధవారం ఒకరోజు శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాడిపూడి సచివాలయ కార్యదర్శి భీమేశ్వరరావు ట్రైనీగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వీరన్న, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం : పంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని ఎంపిడిఒ జి.రాజమనోహార్ సూచించారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలంల పంచాయతీ పురోగతి సూచిక కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

భర్త మందలింపుతో భార్య ఆత్మహత్య

ప్రజాశక్తి - కొత్తపేట

డ్యూటీ నుంచి ఇంటికి వచ్చిన భర్త తన భార్యను మందలించడంతో ఆమె మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన మనల్లె నాగరవీంద్ర రావులపాలెం సర్వే పామాయిల్ కంపెనీలో ఫీల్డ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నాడు. సుమారు నాలుగు నెలల క్రితం నాగ రవీంద్ర తన భార్య పావని, కుమార్తెతో కలిసి కొత్తపేట బాబా నగర్ నివాసం ఉంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు నాగ రవీందర్ ఇంటికి వచ్చిన సమయంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి తన భార్యను మందలించాడు. దీంతో ఆమె పక్క గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొంది. ఎంతగా ఆమె బయటకు రాకపోవడంతో చుట్టుపక్కల వారి సాయంతో తలుపులు బద్దలు కొట్టి ఆమెను కిందకు దించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. పావని తండ్రి కొండేపూడి నాగేశ్వరరావు ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.సురేంద్ర తెలిపారు.

రెండు ఇసుక లారీలు సీజ్

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండల పరిధిలోని తాళ్లపూడి ప్రక్కిలంక ఇసుక ర్యాంపుల నుంచి ఎటువంటి ఆధారాలు, బిల్లులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు లారీలను సీజ్ చేశామని టాస్క్ ఫోర్స్ ఎస్ఐ జి.గంగాధర్‌రావు తెలిపారు. సీజ్ చేసిన ఈ లారీలను తాళ్లపూడి పోలీస్ స్టేషన్‌కు తరలించామని తెలిపారు.

చోరీ కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - రాజానగరం

తాళాలు పగులగొట్టి ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురిని రాజానగరం పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ.1.15 లక్షల నగదు, 22 కాసుల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసు స్టేషన్ ఆవరణలో సిఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నార్త్ జోన్ డిఎస్‌పి వై.శ్రీకాంత్ ఈ వివరాలను మీడియాలకు వెల్లడించారు. నామవరం పాత రామాలయం వద్ద ఉంటున్న రేలంగి లోవరాజు కుటుంబం ఈ నెల 2న ఇంటికి తాళం వేసి తలుపులమ్మ లోవ ఆలయానికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపు తీసి ఉన్నాయి. పరిశీలించగా ఇంట్లోని రూ.1.75 లక్షల నగదు, 22 కాసుల బంగారం వస్తువులు చోరీకి గురైనట్టు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు సిఐ ప్రసన్నవీరయ్యగౌడ్ కేసు నమోదు చేశారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం నలబా సత్యనారాయణ, బెందపూడి రత్నరాజు, ఇసకోటి పవన్‌కుమార్‌లను నిందితులుగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. దర్యాప్తు చేపట్టిన సిఐ, ఎస్ఐలు కుమార్, బలసౌరి, నాగార్జున సిబ్బందిని డిఎస్‌పి అభినదించారు.

ఇద్దరు విఓఎలు అరెస్టు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మండలంలోని పాలగుమ్మి గ్రామంలో డ్వాక్రా రుణాల సొమ్ము స్వాహా చేసిన ఇద్దరు విఓఎలను పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్ఐ శేఖర్‌బాబు తెలిపారు. డ్వాక్రా సభ్యులు కట్టిన సుమారు రూ.20 లక్షల సొమ్మును ఇద్దరు విఓఎలు తమ సొంత అవసరాలకు వినియోగించుకుని స్వాహాకు పాల్పడ్డారన్న ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఈ దర్యాప్తు అనంతరం వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట-పెద్దాపురం రోడ్‌లో పూర్ణ ఫంక్షన్ హాలులో బుధవారం సమావేశానికి చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా బ్యానర్లు కడుతుండగా విద్యుదాఘాతంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వైసిపి పట్టణ అధ్యక్షుడు పాగా సురేష్ కుమార్, కార్యకర్త రాజు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు ఆసుపత్రి వద్దకు వచ్చి క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం నిమిత్తం వారిని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజెస్, ఆవాల లక్ష్మీ నారాయణ, నేతల హరిబాబు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నువ్వుల గుంట వీధిలో నివసిస్తున్న వీరా దుర్గా వీరభద్ర సాయి (28) బుధవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్టు భావిస్తున్నామన్నారు. బుధవారం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వి.మౌనిక తెలిపారు.

లేటరైట్ లారీల అడ్డగింత

ప్రజాశక్తి -రౌతులపూడి

విశాఖ జిల్లా నుండి సబ్ ప్లాన్ ఏజెన్సీ గ్రామాలైన దబ్బాది మీదుగా వెళుతున్న లేటరైట్ తరలిస్తున్న లారీలను జల్దాం గ్రామ శివారులో స్థానికులు నిలుపుదల చేశారు. భారీ వాహనాల రవాణాతో రహదారి ధ్వంసంతోపాటు వాహనాలకు దారి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వాహనాల రద్దీతో దుమ్ము, ధూళి తమ నివాసాలపై చేరడంతో అనారోగ్యం పాలవుతున్నామని వాపోయారు.

నేడు బౌద్ధ ధమ్మ పీఠంలో వన మహోత్సవం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మన కోసం వనం-వనం కోసం మనం నినాదంతో ఉండ్రాజవరం మైత్రేయ బుద్ధ విహార-బౌద్ధ ధమ్మ పీఠం ఆధ్వర్యంలో గురువారం వన మహోత్సవం నిర్వహించనున్నట్టు పీఠాధిపతి అనాలియో తెలిపారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పదేళ్లుగా ఏడాదికి 1,500 వరకూ మొక్కలు నాటుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొని మొక్కల పంపిణీ చేస్తారన్నారు. మొక్కల పంపిణీ కోసం ఆర్థిక సాయం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

యానాం వార్తలు



సమ్మెలో పాల్గొన్న సిఐటియు నాయకులు, కార్మికులు

విజయవంతంగా సార్వత్రిక సమ్మె

ప్రజాశక్తి - యానాం

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె యానాంలో సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విజయవంతంగా ముగిసింది. స్థానిక పాత బస్టాండ్ నుంచి ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తొలుత పాత బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, కార్మికులు పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్, పలువురు నాయకులు మాట్లాడారు. అనంతరం ఆర్ఎఒ మునిస్వామికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కుంచే సత్యనారాయణ, తాళ్లపూడి శ్రీనివాసరావు, కె.మధుబాబు, రమణ, దాసు, కె.శ్రీనివాస్, పి.శ్రీనివాస్, దాసరి రాజు, తిరుకోటి శ్రీనివాసరావు, సబ్బతి రాంబాబు, బైరవమూర్తి, సలాది నాగబాబు పాల్గొన్నారు.

ఎటిఎం కార్డు మార్చి మోసం

ప్రజాశక్తి - యానాం

నగదుడ్రా చేసుకునేందుకు ఎటిఎంకు వెళ్లిన ఒక రిటైర్డ్ పోలీసు ఆఫీసర్‌ను బోల్తా కొట్టించి ఎటిఎం కార్డులను మార్చివేసి నగదు డ్రా చేసుకుని పరారైన నిందితుని బుధవారం యానాం పోలీసులు అరెస్ట్ చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కట్టా సుబ్బరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గతనెల 28న యానాం పిల్లారాయవీధిలోని ఎస్‌బిఐ ఎటిఎం వద్ద రిటైర్డ్ పోలీసు ఆఫీసర్ సత్యనారాయణ రూ.10 వేలు డ్రా చేశారు. మినీ స్టేట్‌మెంట్ రాకపోవడంతో పక్కనే ఉన్న కాసీబు రాంబాబును స్టేట్‌మెంట్ తీయమని అడిగి పిన్ నెంబరు చెప్పి కార్డు ఇచ్చారు. స్టేట్‌మెంట్ రావడం లేదని చెప్పి సత్యనారాయణ ఎటిఎం కార్డును తను తీసుకుని, రాంబాబు తనవద్ద నున్న మరో కార్డును ఆయనకు మార్చి వేశాడు. అనంతరం సత్యనారాయణ ఎటిఎం కార్డునుంచి రూ.80 వేలు, 29న మళ్లీ రూ.40 వేలు డ్రా చేసాడని తెలిపారు. జరిగిన మోసంపై యానాం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో నిందితుని అరెస్టు చేసినట్టు ఎస్ఐ పునీత్ రాజ్ తెలిపారు.

26న 'బుద్ధునితో నా ప్రయాణం' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -తాళ్లరేవు

ఈ నెల 26న కాకినాడ పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ భవనంలో 'బుద్ధునితో నా ప్రయాణం డాక్టర్ అంబేద్కర్' నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా మండల అధ్యక్షుడు పినిపే నాగేంద్రరావు తెలిపారు. నాటక ప్రదర్శనకు సంబంధించిన ప్రచార కరపత్రాన్ని బుధవారం స్థానిక అంబేద్కర్ భవనం వద్ద ఆయన ఆవిష్కరించారు. అంబేద్కర్ జీవిత చరిత్రపై సంఘం శరణం గచ్ఛామి, మహాత్మా జ్యోతీరావు పూలే, వేమన వంటి నాటకాలను ప్రదర్శిస్తున్న హైదరాబాద్‌కు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులు ఈ నాటకం ప్రదర్శిస్తారన్నారు. కాకినాడ గైగోలుపాడుకు చెందిన స్నేహ హాస్పిటల్ అధినేత డాక్టర్ కె.రామ్ స్వరూప్ జవహర్ సహకారంతో ఈ నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారని తెలిపారు. జక్కల ప్రసాద్ బాబు, కన్నీడి వెంకటరమణ, కమిడి ఈశ్వరీబాయి, తాటిపాక దుర్గ బాబు, దుప్పి అదృష్టదీపుడు, తణుకు రాంబాబు, పెనుమాళ్ల బాబా నరసింహారెడ్డి, రొక్కం లోవరాజు, వడ్లమూరి సతీష్, ఊడా రాంబాబు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని ఎంపిడిఒ డి.శ్రీలలిత అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయితీ పురోగతి సూచికపై వివిధ శాఖల అధికారులకు నిర్వహించిన శిక్షణా తరగతులలో ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల అవసరాలను గుర్తించి, వాటి అభివృద్ధికి కృషి చేయాలని, రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా, వైద్య సదుపాయాలు, వ్యవసాయ అభివృద్ధికి చేపట్టవలసిన విధానాలు వంటి వాటిపై స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఒ కె.సంజయ్ కుమార్, ఎఎస్‌డబ్ల్యుఒ వై.వాణి, సిడిపిఒ జి.ఉష, ఎపిఎం పి.సూర్యనారాయణ, ఎపిఒ సుధీర్, డిప్యూటీ ఎంపిడిఒ త్సలికి దొరబాబు పాల్గొన్నారు.

బూత్ స్థాయి అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ ఆర్‌డిఒ కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులకు బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు ప్రారంభించారు. కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని 264 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, బూత్ స్థాయి అధికారులు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ప్రతి బూత్ స్థాయి అధికారులు ఫారం 6, 6ఎ,7లో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తరపున దరఖాస్తుదారుల నుంచి క్లెయిములు, అభ్యంతరాలను సేకరించడం, వాటికి సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని సూసించారు. ఇంటింటికీ తిరిగి బదిలీ అయిన, మారిన, వలస వచ్చిన, చనిపోయిన ఓటర్ల జాబితాలను తనిఖీ చేయాలన్నారు. వారికి కేటాయించిన పార్ట్‌కు సంబంధించిన ఓటర్ల జాబితాలను తరచుగా సందర్శించాలని సూచించారు. ఈ శిక్షణలో డిప్యూటీ కలెక్టర్ భారతి, రూరల్ తహశీల్దార్ ఎస్ఎల్ఎన్.కుమారి, డిప్యూటీ తహశీల్దారు సురేశ్ పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-తుని

తుని రూరల్ రాజపేటకు చెందిన అర్లంక రామ లక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆమె కుటుంబానికి చంద్రన్న బీమా పథకం ద్వారా రూ.ఐదు లక్షల చెక్కును ప్రభుత్వ విప్, తుని ఎంఎల్ఎ యనమల దివ్య బుధవారం అందజేశారు. టిడిపి సభ్యత్వం కలిగిన అందరికీ చంద్రన్న బీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యనమల రాజేష్, కుసుమంచి శోభారాణి, ఇనుగంటి సత్యనారాయణ, మోత్కూరు వెంకటేష్, చింతమనేడు అబ్బాయి, ఎస్.లోవరాజు పాల్గొన్నారు.

సిం సహాయ నిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శంకరయ్య పేటకు చెందిన బాలుడు జోగులపాటి కరుణాకర్ కుమార్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.40,350 చెక్కును బుధవారం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అందజేశారు. రాజా సూరిబాబు రాజు, ఆరిఫ్ ఆలీ, వీరబాబు, అనివిల్ల శాస్త్రి పాల్గొన్నారు.

బాలికల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - జగ్గంపేట

బాలికల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని రామవరం పాఠశాలను ఆయన సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి బాలికల రక్షణ గురించి వివరించారు. డ్రగ్స్ వద్దు బ్రో అన్నది ప్రభుత్వ నినాదమని, దానిని చిత్తశుద్ధితో అమలు చేసేందుకు జిల్లా ఎస్‌పి జి.బిందు మాధవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. పాఠశాలకు 100 మీటర్ల లోపు సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు అమ్మడం, వాడకం నిషేధమన్నారు. ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

సత్యదేవ నర్సరీని సందర్శించిన కేంద్ర మాజీ శాఖ మంత్రి

ప్రజాశక్తి-కడియం

మహారాష్ట్రకు చెందిన కేంద్ర రైల్వే మాజీ మంత్రి శ్రీరామ్ సాహెబ్ దాన్వే మండలంలోని కడియపులంక శ్రీ సత్య దేవ నర్సరీని బుధవారం సందర్శించారు. కుటుంబ సభ్యులతో విచ్చేసి పలు రకాల మొక్కలను పరిశీలించారు. వాటి ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని రకాల మొక్కలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల ప్రేమికుడినైనా తాను ఎన్నో ప్రాంతాలు సందర్శించానని ఇక్కడ నర్సరీ అందాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. కేంద్ర రైల్వే మాజీ మంత్రి సోదరుడు రావు సాహెబ్ దాన్వే జన్మదిన వేడుకలు ఈ నర్సరీ మొక్కల మధ్య ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో బాబా గ్రూప్స్ చైర్మన్ ప్రవీణ్ చంద్, నర్సరీ రైతులు పుల్లా నాగేంద్ర, మాగాపు సూర్య, మెర్ల కష్ణమూర్తి, గట్టి రమేష్, ఎన్. ప్రేమ్ సాగర్, టి.కష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత నర్సరీ రైతు పుల్లా పెద సత్యనారాయణ వారికి స్వాగతం పలికారు.

11న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -కొవ్వూరు

వాడపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఇఇ నారాయణ అప్పారావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వాడపల్లి బంగారమ్మ పేట, మద్దూరు, మద్దూర్ లంక గ్రామాలకు సరఫరా ఉండదన్నారు. వ్యవసాయ సర్వీసులకు ఉదయం నాలుగు గంటల నుంచి 9 గంటల వరకు, మధ్యాహ్న రెండు నుంచి ఆరు గంటల వరకు సరఫరా చేస్తామన్నారు.

ఉండ్రాజవరం : 33/11 కె.వి మోర్త సబ్ స్టేషన్ పరిధిలో మెయింటెనెన్స్, ట్రీకటింగ్ నిమిత్తం 11కెవి వేలివెన్ను, 11కెవి చిలకపాడు ఫీడర్, 11 కెవి పాలంగి సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపేస్తామని ఇఇ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు. ఆరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఉండ్రాజవరం ఎఇ ఎం.రమేష్ బాబు తెలిపారు. వ్యవసాయ వినియోగదారులకు ఉదయం 5గం.నుండి 8గం ల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి విద్యుత్ సరపరా ఉంటుందన్నారు.

గోపాలపురం : ఈనెల 11న 33/11 కెవి గోపాలపురం సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి వాదాలకుంట ఫీడర్ , గోపాలపురం రూరల్ ఫీడర్, జగన్నాథపురం ఫీడర్ పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని ఎఇ డి.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నార. వ్యవసాయానికి ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకు, మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు.

ఆదిత్యలో ఘనంగా జపాన్ దినోత్సవం

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో జపాన్ దినోత్సవం బుధవారం ఘనంగా ప్రారంభించినట్టు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జెంకిన్స్ జపాన్ సీనియర్ ప్రతినిధి టాకాకో ఇమామురా, జెంకిన్స్ ఇండియా ప్రతినిధి ప్రియాంక సర్కార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్స్ ఎం.బి.శ్రీనివాస్, డా. ఆదిరెడ్డి రమేష్, ఇండస్ట్రీ రిలేషన్స్ ప్లేస్‌మెంట్స్ మేనేజర్. వై.వాసవి శెట్టి పాల్గొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను నిరంతరం మెరుగు పరుచుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న భావి ఇంజినీర్లతో పోటీ పడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అందుకే ఆదిత్య యూనివర్సిటీ ముందు చూపుతో విద్యార్థులకు హిందీ, ఇంగ్లీష్‌తో పాటు జపనీస్ భాషపై కూడా పట్టు సాధించే విధంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి అక్కడ పరిశ్రమల్లో సైతం ఉద్యోగ అవకాశాలను పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.



ఆదిత్యలో జపాన్ ఉత్సవంలో పాల్గొన్న ప్రతినిధులు

ఎంఎల్‌ఎను కలిసిన నేతలు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట సొసైటీ చైర్మన్‌గా బుర్రి సత్యనారాయణ, కమిటీ డైరెక్టర్లుగా నండ్ల చిరంజీవి, పాలిశెట్టి సతీష్ నియమితులయ్యారు. రాజపూడి సొసైటీ చైర్మన్‌గా ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, కమిటీ డైరెక్టర్లుగా చింతల బాబురావు, గండికోట శ్రీను నియమితులయ్యారు. వారంతా టిడిపి కార్యాలయంలో బుధవారం ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రును మర్యాదపూర్వకంగా కలిసారు.

సీతారామరాజుకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలోని సూరంపేట పాఠశాల వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో విద్యార్థుల కోసం తన సొంత ఖర్చుతో వంతెన నిర్మించిన ఉపాధ్యాయుడు అనిశెట్టి సీతారామరాజును కలెక్టర్ షాన్మోహన్ సగిలి అభినందించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఉపాధ్యాయుడు సీతారామరాజుకు కలెక్టర్ డిఇఒ పి.రమేష్ కలిసి రూ.లక్ష చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సీతారామ రాజు మాట్లాడుతూ దారి మార్గం లేక పాఠశాలలో విద్యార్థులను చేరేందుకు నిరాకరిస్తున్నారని, దీంతో సొంత డబ్బుతో వంతెన నిర్మించనున్నారు.

పాసుపోర్టు పడిపోయినది

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, నార్కెడిమిల్లి గ్రామానికి చెందిన పాతూరి సురేష్ , తండ్రి: స్వామి అను నేను నేను ది. 04-07-2025 సం॥రం తేదీన నా పాసుపోర్టును నెం. **R5895849** తీసుకుని నార్కెడిమిల్లి సెంటరుకు వచ్చి జిరాక్సు తీయించుకుని తిరిగి ఇంటికి వెళ్ళుచున్న సమయంలో నా పాసుపోర్ట్ ఒరిజినల్ ఎక్కడో పడిపోయినది. నా పాసుపోర్టు కొరకు చుట్టు ప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల కింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

పాతూరి సురేష్, తండ్రి: స్వామి
నార్కెడిమిల్లి గ్రామం ఆత్రేయపురం మండలం
డి ఆర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 96030 73136

ప్రకటన

నా క్లయింట్ ధర్మవరపు సూరిబాబు, తండ్రి : ఆంజనేయులు (లేటు) వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తికి సంబంధిత యాజమాన్య బదిలీలు ద.నెం.లు 11224/2023, 3259/2025, అన్ రిజిస్టర్డ్ విల్లు తేది : 28-7-2004 559/1984ల ద్వారా జరిగి నా క్లయింట్ పేరుపైన ఉన్నది.

షెడ్యూలు ఆస్తి వివరాలు : పూర్వపు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుత కాకినాడ జిల్లా, సామర్లకోట ఎస్ఆర్ఓ ఇలాకా, పెద్దాపురం మండలం, జి.రాగంపేట గ్రామ పంచాయతీ, జి.రాగంపేట గ్రామం ఆర్.యస్.నెం. 326, విస్తీర్ణం 196 చ॥గ॥, స.డోర్ నెం. 1-135 హద్దులు :
తూర్పు : పాలకుర్తి మంగాయమ్మ, పడమర : పాలకుర్తి మంగాయమ్మ ఉత్తరం : పాలకుర్తి మంగాయమ్మ, దక్షిణం : రోడ్డు

ఏ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో గృహరుణం పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన తేదీ మొదలు (7) ఏడు దినములలోగా ఈ దిగువ తెలిపిన మా అడ్రస్‌కి తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా తెలియజేయ గలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత వచ్చు ఏ విధమైన క్లయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గానీ ఏ విధమైన స్థిరపరచ జాలవని యావన్మందికి తెలియజేయు చున్నాను.

ఇట్లు
కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్‌నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.
విజయవాడ. ఫోన్ : 95818 73334.

CHANGE OF NAME

I, **KOLLEPARA VENKATA VISWANADH,** S/o. Kollepara Bulliyya, D.No. 12-11-149/2, A.B.Nageswara Rao Street, Rajamahendravaram (Urban), E.G.Distrct, A.P., Pin: 533104, I have changed my name from **KOLLEPARA VENKATA VISWANATH** (Old Name) to **KOLLEPARA VENKATA VISWANADH** (New Name). Hence forth Iam being called **KOLLEPARA VENKATA VISWANADH,** S/o. Kollepara Bulliyya, for all purpose.

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 241/2024

Between:
చెక్క వీరన్నబాబు -వాది
మరియు
రెడ్డి అనంతలక్ష్మి -ప్రతివాది

To:
ప్రతివాది: రెడ్డి అనంతలక్ష్మి, W/o. సత్యనారాయణ, హిందు, వయస్సు 58 సం॥లు డోరు నెం. 3-7, పులగుర్త విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది. 01-08-2025 సం॥నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేని ఎడల మీపరోక్షమున తీర్మానించబడుతుందని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
మేడపాటి రవిషణ్ముఖ రెడ్డి
అనపర్తి — వాది తరపు అడ్వకేట్
ది.08-07-25 — అనపర్తి, సెల్:9849414626

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రామచంద్రపురం
I.A. No. 315/2025, I.P. No. 5/2019

బిట్వీన్:
రెడ్డి రాంబాబు **-పిటిషనరు**
మరియు
బలుసు వీరకృష్ణ ప్రసాద్, S/o. వీరన్న, వయస్సు 58 సం॥లు, వ్యవసాయం, పానింగిపల్లి గ్రామం, కె.గంగవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు పరిధిలో
-ప్రపోజ్డు రెస్పాండెంటు నెం.32

పై నెంబరు గల ఐ.పి. పిటిషను నందు పిటిషనరు ది. 30-12-2024 సం॥ తేదీని I.A. 315/2025 పిటిషను దాఖలు చేసి ప్రపోజ్డు రెస్పాండెంటు నెం. 33 చనిపోయినందున రెస్పాండెంటు 32 అయిన మిమ్మల్ని ఆర్-33 వారసునిగా చేయమని కోరినందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ద్వారా తెలియజేయమని ఆర్డరు వేసినారు. అప్పటినుండి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా నోటీసులు ఆర్డరు చేసినారు. కావున **ది. 30-7-2025వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది గారు గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మనవి చేసుకొనవలెను. లేని ఎడల పై నెంబరు గల ఐ.ఎ. 315/2025 పిటిషను మీ పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
నేతల మోహనరావు
అడ్వకేట్, కొత్తపేట
రామచంద్రపురం — సెల్: 9848973473
09-7-2025 — 7995189857

ఎస్‌సి హాస్టల్‌లో తహశీల్దార్ తనిఖీలు

ప్రజాశక్తి - గోపాలపురం

వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి, స్టాక్ వివరాలు రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలని తహశీల్దార్ కె.అజయ్‌బాబు సూచించారు. బుధవారం స్థానిక ఎస్‌సి బాలుర వసతిగృహాన్ని ఆయన ఆకిస్మికంగా తనిఖీ చేశారు. స్టాకు వివరాలు, రిజిస్టర్లను, హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. భోజనం నాణ్యతను, వసతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించామన్నారు. ఆయన వెంట ఆర్ఐ నాగసునీత, ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు, విఆర్ఎలు ఉన్నారు.

200 మంది విద్యార్థులు నేత్ర వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి విద్యాలయంలో బుధవారం నిడదవోలు రాజేశ్వరి రామకృష్ణ లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్మించారు. 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 9 మందికి కళ్లజోళ్లు అవసరము గుర్తించారు 14 మందికి మెరుగైన వైద్యం కొరకు ఆసుపత్రిలో చూపించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వి.వెంకటరామారావు, పి.సత్యనారాయణ, ఆళ్ల సత్తిబాబు, కె.అచ్యుత రాంప్రసాద్, కె.నాగేశ్వరావు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IVth ADLL DISTRICT JUDGE : KAKINADA
E.A. 40/25 In E.P. 21/21 in O.S. 78/10

Between:
Beedam Reddappa Reddy, S/o. Peddareddappa Reddy, Plot No.102, Chandra Apartments, Kavadiguda, Hyderabad. ...Petitioner/DHR
and
1) **Yellaboina Vani,** D/o. Suryanarayana murthy, Pandavula metta, Peddapuram, Kakinada District.
2) **Yellaboina Durga Devi,** W/o. Apparao, Pandavula Metta, Peddapuram, Kakinada District.
3) **Musini Prasanna,** W/o. Ramana, Panduvula Metta, Peddapuram, Kakinada District.
4) **Yellaboina Naga Devi,** D/o. Suryanarayana Murthy, Panduvula Metta, Peddpuaram, Kakinada District. ...Respondents/JDRs

Where as the above named Petitioner/ DHR filed E.P. 21/21against you for execution of sale deed for your appearance in Court you have failed to make appearance in E.P. as well as in E.A. 40/25 and you are evaded to Notices. There by the Hon'ble Court ordered Substituted service of notice by way of publication. The above matter E.A.40/25 is stands posted for your appearence on **24-07-2025** and objection. other wise the petitioner will be decided based on record.

AVASARALA NAGARAJU B.Sc., B.L.
Advocate, #8-13-9/23, Srya Building, Prathap Nagar, Kakinada.
Kakinada. Dt:08-07-2025 — Cell: 9912841155

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 494/2024 in **O.S. No. 1073/2008**

Between:
Achata Subba Raju
Senapathi Lakshmi
...Petitioners/ Defendants
AND
Chirla Venkata Reddy (died) and Others
...Respondents/ Plaintiffs

5. Nallamilli Gandhavathi, W/o. Nallamilli Panasa Rama Reddy, Hindu, aged 56 years, Main Road, Ramachandrapuram, E.G.Dist.,
...5th Respondent/ Plaintiff

పై నెంబరు పిటిషన్‌లో 5వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 21-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి — **జి.కృష్ణ కపూర్**
05-7-2025 — అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 120/2023
O.S. No. 228/2021

Between:
Dwarampudi Satyanarayana Reddy, S/o. Veerreddy, Business & Cultivation, Door No. 19-12-11, Ratnampeta, Ramachandrapuram, Ramachandrapuram Mandal, E.G.Dt., ***...DHr***
Vs
Simhadri Narasamma, W/o. Satyanarayana, Streedhana, Door No. 6-165 (New Door No. 6-174), Torredu, Rajamahendravaram Rural Mandal, E.G.Dt., ***...JDr***

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr తాలూకు ఈదిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో **ది. 11-08-2025వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితూ బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును. వేలం షరతులు కోర్టు నజారత్ గారి వద్ద గాని, లేక DHr తరపు న్యాయవాది గారిని గాని అడిగి తెలుసుకొనవచ్చును.

SCHEDULE

District: East Godavari, Mandal: Rajamahendravaram Rural, Sub-Registry: Pidimgoyyi, Village: Torredu.

An extent of 290.4 sq.yards or Ac. 0-06 cts of site out of full extent of Ac. 8-10 cts, covered by R.S. No. 296/1 together with RCC Dhaba house bearing Old Door No. 6-165, New Door No. 6-174, situated in 6th Block of Torredu Village within the Torredu Gram Panchayat area is within the following boundaries.

EAST: 52'.6" feet - Property of Mallina Satyanarayana. **SOUTH:** 49'.6" feet - Site of Sunkavalli Veerraju. **WEST:** 52'.6" feet - Site of Maddukuri Rambabu. **NORTH:** 49'.6" feet - Site of Maareddy Satyanarayana

An extent of 290.4 sq.yards of site together with Dhaba House bearing Door No. 6-174 together doors, windows, terrace, electrical service, ways, water ways and all easementary rights and corporeal and incorporeal rights etc., etc.,

DHr Value: Rs. 15,00,000/-
JDr Value: not given
Amin Value: Rs. 18,60,000/-
SRO Value: Rs. 17,16,880/-
వేలం తేదీ: 11-08-2025
తదుపరి వాయిదా: 18-08-2025

(శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం)
కర్రి సత్యన్నారాయణరెడ్డి
రాజమహేంద్రవరం — DHr తరపు న్యాయవాది
ది.08-7-25 — సెల్: 9949563438

In the Court of the Principal Civil Judge (Junior Division), Kovvur
E.P. No. 21/2024
F.D.I.A. No. 7/2022
O.S. No. 357/2019

Between:
Smt. Gadi Ramalakshmi
..D.Hr/ Petitioner/ Plaintiff
AND
Smt. Jakka Malathi
...J.Dr/ Respondent/ Defendant

To:
J.Dr/ Respondent/ Defendant:
Smt. Jakka Malathi, W/o. Somraju @ Somaraju, age 40 years, resident of D.no. 23-12-7/9, Vemuri Residency, Flat No. 302, Opp: ESI Hospital, Penumatsa vari Street, Sajjapuram, Tanuku, W.G.Dt.,

పై నెంబరు E.P. లో సంగతులు తెలియజేయు నిమిత్తం J.Dr/ Respondent/ Defendant అయిన మీకు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను Order 21 Rule 64 క్రింద ఎన్ని పర్యాయాలు E.P. నోటీసులు పంపినప్పటికీ సదరు J.Dr/ Respondent/ Defendant బుద్ధిపూర్వకముగా Avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా E.P. సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు E.P. లో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల **ది. 16-07-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

వాయిదా: 16-07-2025

వల్లభశెట్టి సురేష్
D.Hr/ పిటీషనర్/ వాది తరపు అడ్వకేట్
కొవ్వూరు — కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
06-7-25 — సెల్:9299908580

వేలం ప్రకటన
మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు, రాజమహేంద్రవరం
యి.పి. నెం. 55/2023 ఇన్ **ఒ.ఎస్. నెం. 52/2017**

బిట్వీన్:
సత్తి విజయలక్ష్మి
-పిటిషనర్/ డి. హెచ్. ఆర్.
మరియు
కట్టా వెంకటలక్ష్మి
-రెస్పాండెంట్స్/ జె.డి.ఆర్

పై నెంబరు యి.పి. నందు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం రెస్పాండెంట్‌కు చెందిన ఈ క్రింది షెడ్యూలు ఆస్తి **ది. 30-7-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. కావల్సిన వారు హాజరు అయ్యి షెడ్యూలు ఆస్తిని పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరం

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్ సబ్ రిజిస్ట్రీ, రాజమహేంద్రవరం అర్బన్ మండలం, రాజమహేంద్రవరం పట్టణం, 23వ వార్డులో గల మంగళవారపుపేట, డోర్ నెం. 23-354, పాత సి.ఎస్. నెం. 42-3-2, కొత్త సి.ఎస్. నెం. 42-3-2/2 గల డాబా ఇల్లుకు కొలతలు, హద్దులు.

1వ ప్రతి:
తూర్పు: కట్టా శ్యామల గారి ఇల్లు మరియు ఇందలి 2వ ప్రతి మరియు నరాల సోమాలమ్మ గారి స్థలము కొంత - 23.3 అ॥. **పడమర:** నరాల సోమాలమ్మ గారి ఇల్లు - 23.3 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇళ్ళ స్థలము - 12.3 అ॥ **దక్షిణం:** రాజవీధి - 12.3 అ॥.
పై హద్దుల మధ్య *31.2/3 చ॥గ॥లు = 26.42* మీటర్లు స్థలము మరియు యీజిమెంట్ హక్కులతో సహా.

2వ ప్రతి:
తూర్పు: నరాల సోమాలమ్మ గారి స్థలము - 3.4 అ॥. **పడమర:** 1వ ప్రతి గోడ - 3.4 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇంటి గోడ - 5.0 అ॥. **దక్షిణం:** నరాల సోమాలమ్మ గారి ఇంటి గోడ, రాజవీధి - 5.0 అ॥
పై హద్దుల మధ్య *1.8/9 చ॥గ॥లు = 1.50* మీటర్లు స్థలము మరియు యీజిమెంట్ హక్కులతో సహా.

3వ ప్రతి:
తూర్పు: ఎమ్.సుబ్బారావు గారి బాత్రూమ్‌ల గోడ - 5.3 అ॥. **పడమర:** ముసిని సుబ్బారావు మరియు ఇతరుల ఇళ్ళ స్థలము - 5.3 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇంటి స్థలము - 6.3 అ॥. **దక్షిణం:** ముసిని సుబ్బారావు గారి ఇంటి స్థలము - 6.3 అ॥.
పై హద్దుల మధ్య *3.2/3 చ॥గ॥లులో* స్థలము, బాత్రూమ్‌లు, ఇందలి కట్టా వెంకటలక్ష్మి గారికి గల 1/3వ వంతు ఉమ్మడి హక్కు యీజిమెంట్ హక్కులతో సహా.

మొత్తం మూడు ప్రతులు కలిపి *34 చ॥గ॥ = 29.01 మీ॥లు* విస్తీర్ణం గల స్థలము మరియు ఇందలి 1వ ప్రతి నందు గల డాబా ఇల్లు మరియు 2వ ప్రతి నందు గల యీజిమెంట్ హక్కులు, 3వ ప్రతి నందు గల బాత్రూమ్‌లు నందు హక్కులతో సహా.

బజారు ధర : 14,12,700/-
డి. హెచ్.ఆర్. ధర : 15,00,000/-
జె.డి.ఆర్. ధర : ఇవ్వలేదు
అమీనా ధర : 18,00,000/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
బి.సదాశివరావు
రాజమండ్రి — అడ్వకేట్, రాజమండ్రి
09-7-25 — సెల్: 9441474932